# సుధ

రచన;
కుమారి ఆదిభట్లలక్ష్మి

(గత సంచిక తరువాయి)

గబుక్కున వంగి శ్రీధర్ కాళ్లు పట్టుకొంటూ, 'నువ్వు నిజంగా దేవుడివి బావా'... అంది రాధ.

'ఛీ...అంటూ లేవనెత్తి హృదయానికి హత్తుకొన్నాడు.' వెళ్ళి పడుకో నిశ్చింతగా, అంటూ వదిలేశాడు.

'వస్తాను బావా, నీ ఋణం ఎన్నటికీ తీర్చుకోలేను.' అంటూ తన గదిలోకి వెళ్ళిపోయింది.

తేలిగ్గా గాలి పీల్చుకొన్నాడు శ్రీధర్.

ఆ మర్నాడు పార్వతమ్మ బలవంతంతో వెళిపోదామనుకొన్న రాధ ఉండిపోయింది.

'ఇదంతా అమ్మతో చెపితే ఇప్పుడే రభస చేస్తుంది' అందుకే ఏకంగా రాధ శుభలేఖ అందేటట్లు చెయ్యాలి అంతవరకూ తనేమీ చెప్పకూడదు అనుకున్నాడు శ్రీధర్,

'బావా...మీ ఊరు చూపించవా'...అని అడిగింది రాధ.

అలాగే రాధా...నే వచ్చేసరికి రడీగా వుండు, సాయంత్రం తీసుకెళతా అని, సాయంత్రం సుధని కూడా పిలుస్తే బాగుణ్ను అనుకొన్నాడు, కాని 'అమ్మ గ్రహించే[illegible] ఊరుకున్నాడు శ్రీధర్.

సాయంత్రం అయ్యేసరికి రాధని తీసుకొని ఊరు తిప్పటానికి వెళ్ళాడు.

వెళుతున్న ఇద్దర్నీ చూసి, 'చిలకాగోరింకల్లావున్నారు,

---

వారు మనసోదరులు కారా? వారంతా ఎలా చదువుతారు. చదువుకోవాలని వుండి, చెప్పించే దిక్కులేక ఎంతో మంది అగచాట్లు పడుతున్నారు, మన యింటిదగ్గరనుంచి వస్తూన్న డబ్బును జల్సాగా ఖర్చు పెడుతున్నాం. ఈ ఖర్చులో మీకు తోచినంత యివ్వండి. వాళ్ళకు విద్య చెప్పించవచ్చు. మనం ఈ విధంగా చేస్తే మనం ఇక్కడనుంచి వెళ్ళిపోయిన తర్వాత వచ్చేవాళ్లు కూడ, పేదవిద్యార్థులకోసం పాటుపడతారు. ఎవరెంతయిస్తారో ఇవ్వండి. రండి! చేతులు కలపండి. మన కాలేజిపేరు నిలబెట్టి మనం పేరు తెచ్చుకోవాలి, అంటూ ఉద్రేకంగా దీర్ఘోపన్యాసం యిచ్చాడు.

స్టూడెంట్సంతా అతని పలుకులకు ఉద్రేకపూరితులై చేతులు కొట్టుతూ కరతాళధ్వనులు చేశారు.

[illegible]! ఎంత బాగా మాట్లాడాడో? సుజాత అంది.

(సశేషం)

---

ఎవరికోసం చేసుకొంటాడు, తన్నేడిపించటానికి గాని, అందుకే వచ్చిం దగ్గర్నుండీ వదలకుండా తిరుగుతున్నాడు, నాకేం తెలియదనుకున్నాడు వెర్రినాగమ్మ అనుకుంటూ లోపలికి వెళిపోయింది పార్వతమ్మ.

♦ ♦ ♦ ♦

'సుధా మధూ కలసి శ్రీధర్ ఇంటికి వచ్చారు. ఏమండీ అనిపిల్చిన మధు పిలుపుకి...ఎవరూ వస్తున్నా... అంటూ వచ్చింది పార్వతమ్మ.

'రండమ్మా, రండి', శ్రీధర్ ఇప్పుడే, మా తమ్ముడు కూతురు రాధ వస్తేనూ...దాన్ని తీసుకొని వెళ్ళేడు. అంటూ, రా అమ్మా సుధా...అంటూ లోనికి తీసుకొని వెళ్ళారు.

'పీటవేసి' కూర్చో...అమ్మా'అంటూ!' ఆవిడ ఏవిటో సర్దుకుంటోంది.

'ఏమిటి సంగతులు సుధా' ..అన్నారావిడ.

'ఏమీ లేవండీ...' అంది నవ్వుతూ_

'మళ్ళీ అవిలే... నిన్న మా తమ్ముడు కూతురు రాధ వచ్చిందమ్మా, నీలానే అదీ బి. ఏ......పాసయ్యింది. చురుకైన పిల్ల, ఇల్లంతా అదే అయి తిరిగిందనుకో. అన్నారు ముసిముసి నవ్వులు నవ్వుతుంటూ'

'వస్తే మా ఇంటికి తీసుకురండి' అంది సుధ.

'రేపు వెళిపోతుందమ్మా...అయినా ఇంకెన్నాళ్లలే మూఢం వెళితే వెళ్ళేదానికి, ఇక్కడే ఉంటుందిగా' అన్నారు.

'ఆహా...అలాగాండీ, ఈ వూరి సంబంధమే నన్న మాట' 'అంది సుధ.

'అయ్యో నా మతిమండా అసలు విషయం చెప్పకుండానే అన్నీ వాగేస్తున్నా...అన్నారు బుగ్గలు నొక్కుకుంటూ_

'ఏమిటి' అంది సుధ ఆశ్చర్యంగా.

'మా శ్రీధరేనమ్మా పెళ్ళికొడుకు, చిన్నప్పట్నుంచీ అనుకున్నదే కదా' అన్నారు.

సుధకి తక్కినమాట లేమీ వినిపించలేదు, కాళ్లకింద భూమి గిరగిరా తిరిగినట్లయింది. శ్రీధర్‌కి పెళ్లి కుదిరిపోయిందా? ఎంత మోసపోయింది తను అనుకొంది. పార్వతమ్మగారు వెనుదిరిగి అలమార్లో ఏవో సర్దుతూండటంతో, సుధ మొహంలో మార్పేం ఆవిడ గమనించలేదు.

'నే వెళ్తానండీ' అంటూ లేచి నిలబడ్డ సుధతో_

'అదేమిటమ్మా అప్పుడే వెళ్తావంటావేమిటి.' ఉండయితే బొట్టుపెడతా అంటూ, కుంకుమ భరిణతెచ్చి బొట్టుంచారు సుధ మొహాన.

అక్కడనుంచి ఇంటికి ఎంత తొందరగా వెళదామా అన్నట్లు వున్న సుధ వెంటనే ఏ ఒక్క నిమిషం కూడా అక్కడవుండకుండా, హాల్లోకి వచ్చి-

'మధూ' వస్తావా అంది.

తెల్లగా పాలిపోయినట్లున్న సుధ మొహం వైపు ప్రశ్నార్థకంగా చూస్తూ పద అన్నాడు.

'వెళతామండీ' అంటూ ఇద్దరూ బైటపడారు.

తోవలో; 'ఏం సుధా' అలా వున్నావ్ అని అడిగాడు.

'ఏం లేదు' అంది పొడిగా.

'వచ్చినప్పుడు బాగానే వున్నావే, మరి ఇప్పుడేం వచ్చింది.' అన్నాడు.

'అబ్బ ఏం లేదురా, నాకు తలనొప్పిగా పద తొందరగా అంది విసుగ్గా'

సుధ గొంతులో విసుగుచూసి మరేం మాట్లాడలేదు మధు.

♦ ♦ ♦ ♦

ఇంటి కెలావచ్చిందో సుధకే తెలియదు, రావటంతో తన మంచంమీద వాలిపోయింది.

అల్లకల్లోలం అయిపోతున్న బుర్రని అదుపులోపెట్టుకోటానికి విశ్వప్రయత్నంచేసింది. కాని తనకు సాధ్యం కాలేదు. 'నే నెందుకు అంతలా ఆరాధించేను అతన్ని, తాను కట్టుకున్న బంగారు మేడలన్నీ ఒక్కసారి కూలి పోయాయి' అని ఆమె హృదయం అంతా ఆవేదనతో కుండిపోతోంది. కపటో చనువుగా ప్రవర్తించాడు, తానొక ఆటబొమ్మ అనుకున్నాడు, తన మనస్సులో చెలగాటం ఆడుకున్నాడు, ఎవరితో చెప్తుంది, ఏమని చెప్తుంది, తన హృదయం పగిలిపోయింది, ఓటమిని భరించ లేని సుధ కళ్ళు వాచేలా ఏడ్చి, ఏడ్చి సొమ్మసిల్లిపోయింది.

ఎంతకీ భోజనానికి రాకపోవటంచూసి; ఏమే సుధా ఏం చేస్తున్నావ్ అంటు గదిలో: అడుగుపెట్టిన సావిత్రమ్మ, 'వేళకాని వేళ ఈ పడకేమిటే' లే అంటూ సుధని తట్టబోయిన ఆవిడ ఒక్కసారి త్రుళ్ళిపడింది. అయ్యో, పిల్లవళ్లు ఎలా కాలిపోతోందో, మాయదారి జ్వరం, ఇప్పటి కిప్పుడిలా వచ్చిందే తల్లీ, అంటూ ఆవిడ హడావుడిగా ఏమండీ, ఏమండీ పిల్లవళ్లు చూడండీ ఎలా మరిగిపోతోందో అన్నారు...

ఏమిటే నువ్వు మరీనూ, ఇందాక బాగానే వుందిగా అంటూ గదిలోకి వచ్చి, సుధా అమ్మా సుధా అంటూ పిల్చారు.

సుధ వంటిమీద తెలివి వుండేగా పలికేందుకు అక్కడ జరుగుతున్న రభసకి మధు వచ్చాడక్కడికి వుండండి నాన్నారూ శ్రీధర్‌కి ఫోన్ చేస్తాను. అంటూ వెళ్ళాడు.

శ్రీధర్‌కి ఫోన్ చెయ్యగానే కారులో వచ్చేసాడు కావలసిన మెడిసన్స్ ఏవో పట్టుకొని, టకటకా బూట్లు శబ్దం చేసుకొంటూ మెళ్ళో స్టెత్ వూపుకుంటూ దేవిగారి గదిలో అడుగుపెట్టాడు.

'రండిసార్ రండి' అంటూ కుర్చీ వేసాడు.

నాడిపట్టుకొని చూసి, స్టెత్ పెట్టి టెస్ట్ చేసి, పరవా లేదు. హై ఫీవర్ వుంది. ఇప్పుడొక ఇంజక్షన్ ఇస్తాను తెలివివస్తుంది అన్నాడు అక్కడున్న వారిని ఉద్దేశించి.

అంతా ఆ గదిలో దిగులుగా కూర్చున్నారు.

సావిత్రమ్మ నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ 'ఏమిటో బాబూ పాడుజ్వరం ఇప్పటికిప్పుడే ఇలావచ్చేసింది. సాయంత్రం మీ యింటికి వెళుతున్నప్పుడు బాగానేంది. అక్కడినుండి రాగానే మంచంమీద వాలిపోయింది.' అన్నారు ఇంతలో, 'అమ్మా'...అంటూ మూలిగి ప్రక్కకు వత్తిలి గిల్లింది సుధ.

ఆ... ఇంక ఫరవాలేదు తెలివివచ్చిం ఇక మేం చూసుకొంటాం మీరెళ్ళి పడుకోండి ఫరవాలేదు అన్నాడు. సుధ తల్లితండ్రుల నుద్దేశించి.

వాళ్ళంతా ఎలాగో వెళ్ళిపడుకున్నారు.

గదిలో మధూ, శ్రీధర్ ఇద్దరే మిగిలారు.

కూడా అలా ఈజీ చైరులో పడుకోండి ఫరవాలేదు అంటున్న శ్రీధర్ బలవంతంతో మధు కూడా పడుక్కుండి పోయాడు.

శ్రీధర్ సుధ పక్కకు వెళ్ళి, సుధా, ఏయ్ సుధా,ఏది ఇటుతిరుగు ఈటాబ్ లెట్ వేసుకో అంటూ తలపట్టుకొని బలవంతతంగా టాబ్ లెట్ మింగించాడు.

సుధకి ఇంకా పూర్తిగా తెలివిరాలేదు. తానెక్కడుందో, ఏంచేస్తోందీ కూడా వూహించలేనంత నీరసంగా వుంది. కళ్ళు తెరవబోయి ప్రయత్నం చెయ్యబోతే మళ్ళీ వాలిపోతున్నాయి.

శ్రీధర్ సుధవైపే రెప్పవాల్చకుండా చూస్తున్నాడు. ఎంతో అమాయకంగా వుందా మొహం, పసిపిల్లలా అనిపించిందా క్షణంలో సుధ.

మెల్లగా ఇటూ, అటూపొర్లుతూ ఏవో అస్పష్టంగా కలవరిస్తోంది.

నేను... నేను మోసపోయాను... శ్రీధర్ నేను మోస పోయాను అంటోంది.

(తరువాయి 19వ పేజీలో)

(10వ పేజీ తరువాయి)

ఏమిటి మోసపోయింది, ఏం జరిగింది సుధకి, ఆశ్చర్యంగా కనుబొమ్మలు ముడిపడ్డాయి శ్రీధర్‌కి.

సుధని కదుపుతూ, 'ఏయ్ సుధా, ఏం జరిగింది చెప్పు' అతడిగాడు.

శ్రీధర్ మాటలేమీ సుధ చెవిని సోకలేదు. ఏడుపు ఉద్యుక్తం కాసాగింది.

ఆ కొన్ని క్షణాల్లో మధ్యనే, కొద్ది పరిచయానికే మిమ్మల్నెంతగా ప్రేమించాను.

అంతా నా తెలివితక్కువ...మీ రెందుకు చెప్పలేదు నాకు...అంటూ నుదురు రాసుకొంటూ ఏడుస్తున్న సుధని చూసి...

'ఏమిటి ఇలా మాట్లాడుతోంది, తనుకూడా సుధనింతో గాఢంగా ప్రేమించాడే మరింకేం చెప్పాలితను, నన్నా మాత్రం అర్థం చేసుకోలేక పోయిందా, తానేం మోసంచేసాడు సుధని, కొద్దిరోజుల్లో పెళ్ళి కూడా చేసుకుందాం, అనుకొంటున్నాడే, మరిదంతా ఏమిటి' అనుకొన్నాడు.

సుధమాటలు వింటూంటే పిచ్చి పట్టినట్టయింది శ్రీధర్‌కి.

సుధ ఇంకా ఏడుస్తూనే వుంది. పెళ్ళిళ్ళమధ్య శ్రీధర్...మిమ్మల్ని ఎలా మరచిపోనూ...అంటూన్న సుధని కదుపుతూ సుధా, సుధా,అంటు లేపుతున్నాడు. మెల్లి మెల్లిగా అతి ప్రయత్నంమీద కళ్ళు తెరచిన సుధ, ఆశ్చర్యంగా కళ్ళుపెద్దవి చేసి, శ్రీధర్ వైపే చూస్తూ వుండిపోయింది.

శ్రీధర్ చిలిపిగా నవ్వుతూ కనిపించాడు, అలసినట్లుగా ఉండి, పుట్టు చెదిరి, విశాలమైన నుదుటిమీద చిందర వందరగా పడి ఎంతో అందంగా వున్నాడు. అలాతనవైపే చూస్తున్న సుధనిచూసి, 'ఏం సుధా అలా చూస్తున్నావ్' అన్నాడు జుట్టు నిమురుతూ.

మీరు...మీరు...ఎందుకు వచ్చారూ...నేను......నేను...ఇప్పటికే పిచ్చిదాన్నయ్యేను: మిమ్మల్ని చూసి అని ఏడుస్తూ ప్రక్కకి వత్తిగిల్లింది.

'సుధా, ఏమిటీ నాటకము, ఏది ఇటుచూడూ, ఎందుకలానలిగిపోతున్నావ్, ఈ వేళ ఏ కేమయింది!అంటున్న శ్రీధర్‌తో_

'ఏమీ తెలియనట్టెందుకు మాట్లాడుతారూ......మీ చదువుచూసే మోసపోయాను' అంది వెక్కుతూనే.

'పిచ్చిదాన్లా నీలో నువ్వే ఎందుకు ఏవేవో వూహించుకొని బాధపడతావ్, ఇప్పుడు నీకేం మోసం జరిగిందని. నిన్నెవరైనా ఏమైనా అన్నారా, చెప్పు, చెప్పకపోతే నామీద ఒట్టే' అన్నాడు కన్నీరు తుడుస్తూ! సుధ వద్దని వాదించలేదు. మౌనంగా వుండిపోయింది. అలసిన హృదయానికి సేదతీరుస్తున్నట్టుగా వున్నాయి. అతనిమాటలు.

'చెప్పుసుధా, చెప్పకపోతే ఒట్టనాన్నుగా' అంటూ రెట్టించాడు. సుధ ఒక్కొక్కమాటే కూడ బలుక్కుంటున్నట్టుగా, ఆ రోజు జరిగిందంతా చెప్పి, 'నే నింకేం చెయ్యాలి, ఎవరికోసం చూడాలి, మీ కొద్దిపాటి పరిచయం పురస్కరించుకొని నామనను పారేసుకొన్నాను, నాదే తప్పు, నన్ను క్షమించండి' అంటూ దోసిట్లో ముఖం దాచేసుకొని ఒక్కసారిగా ఏడ్చేసింది.

'పిచ్చి సుధా అమ్మమాటలు నమ్మేసావా, అమ్మకేం తెలియదు' అంటూ ఆ రోజు రాధకి, తనకి మధ్య జరిగినదంతా చెప్పి, చెంపబరాస్తూ, ఇంత వేలకేమిటి నువ్వు మరీ ఇంత సున్నితం అయితే ఎలా?' అంటున్న శ్రీధర్ చెయ్యి తనచేతుల్లోకి తీసుకొంది సుధ.

'మీరంటున్నది నిజమేనా' అంది కళ్ళు పెద్దవిచేసూ.

'నిజం సుధా, నిన్ను తప్ప ఇంక ఎవర్ని ఎలా చేసుకుంటాననుకున్నావ్, ఆడపిల్లల్ని ఏడిపించే అల్లరి వెధవననుకున్నావా!' అన్నాడు ముందుకొంగుతూ.

'మీ రెంత మంచివారు, నన్ను...క్షమించరూ! అంది లేవబోతూ, ఆ...ఆ...లేవకు, నేను నిన్ను క్షమించడమేమిటి, నన్నే క్షమించాలి, నీకు ముందేచెప్తే ఇంత రబస అరోదికాదు అంటూ, నీ అనుమానం తీరినట్లేనా అన్నాడు బుగ్గమీద చిన్నగా మీటుతూ!

సిగ్గుగా చేతుల్లో మొహం దాచేసుకొంది సుధ.

'ఆ...ఆ . అప్పుడే అమ్మాయిగారు పెళ్ళికూతురై పోయారే అన్నాడు సుధ చేతితీస్తూ.

(సంపూర్ణం.)